కూసుమంచి ఏడీఈ
త్రుటిలో తప్పిన ప్రమాదం

- లారీని వెనక నుంచి ఢీకొట్టిన కారు

(ఖమ్మం రూరల్ -విజయం న్యూస్): ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు వద్ద మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది.. కూసుమంచి విద్యుత్ శాఖల ఏడీఈగా పనిచేస్తున్న కోక్యనాయక్ కు త్రుటిలో ప్రమాదం తప్పింది. విధినిర్వహణలో భాగంగా ఖమ్మం నుంచి కూసుమంచి వైపు కారులో వస్తుండగా తల్లంపాడు గ్రామంలో ఆయన ప్రయాణిస్తున్న కారు ఎదురుగ వెళుతున్న లారీని ఢీకొట్టింది.. ఎదురుగా వెళ్తున్న లారీ సడన్ బ్రేక్ వేయడంతో వెనుకనే ప్రయాణిస్తున్న కారు ఢీ కొట్టింది. దీంతో కారు ముందుభాగం ధ్వంసమైంది. కారులో ప్రయాణిస్తున్న ఏడీఈ కోక్యనాయక్ స్వల్పంగా గాయపడ్డారు.సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బయోమెట్రిక్ హాజరు అమలు కోసం
చర్యలు తీసుకోవాలి

- అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

(ఖమ్మం-విజయంన్యూస్): బయోమెట్రిక్ హాజరు అమలుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో అధికారులు, తెలంగాణ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ప్రతినిధులతో బయోమెట్రిక్ హాజరుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన, సాంఘిక సంక్షేమ శాఖల వసతి గృహాల్లో బయోమెట్రిక్

హాజరును ప్రవేశపెట్టినట్లు అట్టి దానిని వంద శాతం అమలయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ప్రతినిధులు సమస్యలు గుర్తించి, అన్నిచోట్లా హాజరు బయోమెట్రిక్ లో నమోదు అయ్యేలా చూడాలని, ట్రెజరీ అధికారులకు బయోమెట్రిక్ హాజరుతో బిల్లుల స్క్రూటిని చేసేలా సూచనలు చేయాలని ఆయన తెలిపారు. విద్యా శాఖలో బయోమెట్రిక్ హాజరు అమలుకు ఉద్దేశించిన జిల్లాల జాబితాలో ఖమ్మం జిల్లాను చేర్చుటకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. 32 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బయోమెట్రిక్ హాజరుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. కళాశాలల్లో బయోమెట్రిక్ హాజరుకు ఉన్న పరికరాల పరిస్థితిని చూసి, వాటి పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలన్నారు. బిసి సంక్షేమ వసతి గృహాల్లో కరోనాకు పూర్వం ఉన్న బయోమెట్రిక్ హాజరు పరిస్థితిని పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, డిడి సాంఘీక సంక్షేమం సత్యనారాయణ, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి కృష్ణా నాయక్, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జ్యోతి, జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి రవి బాబు, ఇడిఎమ్ దుర్గాప్రసాద్, టీఎస్ టీఎస్ ప్రతినిధులు అభిషేక్, పవన్ కుమార్, భానుతేజ, ప్రహ్లాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దార్ కార్యాలయం ఎదుట
బైఠాయించిన ఆదివాసీ గిరిజన బిడ్డలు

బూర్గంపహాడ్, నవంబర్ 01(విజయం న్యూస్): భద్రాద్రి జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలో గల బుడ్డగుడెం గ్రామంలో గల మా గిరిజనుల భుములు లాక్కునేందుకు అటవీశాఖ అధికారులు కంకణం కట్టుకున్నారని ఈ క్రమంలో నిన్న సోమవారం ఉదయం మాకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా హక్కుల నిర్ధారణ

కుడ జరగకుండా మేము సేద్యం చేస్తున్న భూములలోకి వచ్చి మహిళలు అని కూడా చూడకుండా విచక్షణారహితంగా అటవీశాఖ అధికారులు కొట్టారని అటవీశాఖ అధికారుల పై చర్యలు తీసుకోవాలని మా భు మాకు సాగు చేందుకు పట్టాలు చేసి ఇవ్వాలని తహసిల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించిన ఆదివాసీ గిరిజన బిడ్డలు.వెంటనే స్పందించిన స్థానిక తహశీల్దార్ భగవాన్ రెడ్డి వారి సమస్యని అడిగి తెలుసుకున్నారు వీలైనంత తోరగ ఇట్టి విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి దర్యాప్తు చెసి న్యాయపరంగా,న్యాయం చేందుకు కృషి చేస్తా అని అప్పటి వరకు గొడవలకు వెళ్లి ఇబ్బందులు పడిద్దని ఆయన వారికి బదులిచ్చారు తహసిల్దార్ భగవాన్ రెడ్డి తో పాటు స్థానిక ఎస్ఐ పి.సంతోష్ ఉన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఆదివాసీ సేన జిల్లా కన్వీనర్ ఉకే రవి,సీపీఎం మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు,మీడియం పుల్లయ్య,సొడే రాజు,మీడియం శ్రీను,సోడే వీరభద్రం,కృష్ణ, కాంచన, మడకం రాజారావు, పలువురు ఆదివాసీ నాయకులు,ఆదివాసీ గిరిజన బిడ్డలు ఉన్నారు.

అక్రమంగా నిల్వ ఉంచిన
రేషన్ బియ్యం పట్టివేత

మణుగూరు/ అశ్వాపురం, నవంబర్ 1 (విజయం న్యూస్): అశ్వాపురం మండలం

లోని మల్లెల మడుగు గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఎనిమిది క్వింటాల రేషన్ బియ్యాన్ని మంగళవారం అశ్వాపురం తాసిల్దార్ వి. సురేష్ కుమార్ పట్టుకొని కేసు నమోదు చేశారు. పట్టుబడిన రేషన్ బియ్యం ను రేషన్ షాప్ డీలర్ కు అప్పగించారు. ఈ దాడిలో ఆర్ఐ తోట నాగమణి, వీఆర్ఏ వెంకటేశ్వర్లు వున్నారు.

ఆయన సైన్యం..

- పాదయాత్రకు కార్యకర్తలు తరలింపులో మల్లు దంపతుల కృషి అమోఘం
- జిల్లా మొత్తం తిరిగిన మల్లునందిని, పువ్వాళ్ల దుర్గప్రసాద్
- జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- భారీగా తరలివెళ్లిన పార్టీ శ్రేణులు
- 100 బస్సులు, 200 కార్లతో పాదయాత్రకు తరలినజనం
- రాహుల్ గాంధీతో కలిసి నడిచిన సీఎల్పీనేత భట్టి,నందిని
- దంపతులకు కితాబిచ్చిన రాహుల్

ఖమ్మంప్రతినిధి, నవంబర్ 1(విజయంన్యూస్): మాజీ ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుండగా, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీగా తరలివెళ్లారు. సోమవారం ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గానికి కేటాయించగా అందుకు గాను జన సమీకరణ విషయంలో జిల్లా నాయకత్వం వెనకడుగు వేయలేదు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఆయా నియోజకవర్గాలకు బాధ్యతలు చూస్తున్న పీసీసీ మెంబర్లు, ముఖ్య నాయకులు జన సమీకరణ చేయడంలో కీలక పాత్ర పోషించారు. అందరికంటే ముఖ్యంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రలో ఉండగా, ఆయన సతిమణి మల్లు నందిని బాధ్యతను బుజాలపై వేసుకుని భారీగా జన సమీకరణ అయ్యే విధంగా పనిచేశారు. అలాగే జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గప్రసాద్ పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేశారు. ఆయన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు నియోజకవర్గానికి ఒకరు చొప్పున ఇన్ చార్జ్ లను నియమించడంతో పాటు అన్ని మండలాల నాయకులతో పోన్లో ఎప్పటికప్పుడు పర్య వేక్షణ చేస్తూ అద్భుతంగా జన సమీకరణ చేశారు. దీంతో ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి భారీగా పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. మధిర నియోజకవర్గానికి ఇన్ చార్జ్ గా ఉన్న మల్లు నందిని 40 బస్సులు, 40 కార్లలో మధిర నియోజకవర్గంలోని కార్యకర్తలు, నాయకులను హైదరాబాద్ కు తరలించారు. అలాగే కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పీసీసీ మెంబర్లు పోట్ల నాగేశ్వరరావు, బాలశౌరి, ఇన్ చార్జ్ గా పనిచేసిన పెంద్ర అంజయ్య పర్యవేక్షణలో 20 బస్సులు, 10 కార్లలో సుమారు 1000 మంది తరలివెళ్లారు. ఖమ్మం నియోజకవర్గం నుంచి పీసీసీ సభ్యులు, ఖమ్మం నగర అధ్యక్షుడు ఎండీ.జావిద్ ఆధ్వర్యంలో 10 బస్సులు, 15 కార్లలో సుమారు 700 మంది జనం తరలివెళ్లారు. పాలేరు నియోజకవర్గానికి పీసీసీ మెంబర్ రాయల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 10 బస్సులు, 10 కార్లు, వైరా నుంచి పీసీసీ సభ్యుడు మాలోతు రాందాసు నాయక్ ఆధ్వర్యంలో 10 బస్సులు, 10 కార్లు, బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో కొన్ని కార్లలలో, సత్తుపల్లి నుంచి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 10 బస్సులు, 5 కార్లలో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ జన సమీకరణకు ప్రధాన కీలక పాత్ర పోషించింది మల్లు నందిని, జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గప్రసాద్. సామాజిక సేవకులు మల్లు నందిని పాత్ర అమోఘం అంటూ జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు కొనియాడారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం మల్లు నందిని 20 సంవత్సరాలుగా ఎంతో కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టసుఖాల్లో అండగా ఉంటున్నారు. మధిర ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ శాసనసభ పక్ష నేతగా మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర రాజకీయాల్లో, కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తూ నిరంతరం బిజీగా ఉంటున్నారు. ఈ తరుణంలో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ కార్యకర్తలకు మల్లు నందిని అండగా ఉంటూ, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ దిశ నిర్దేశం చేస్తున్నారు. అంతేకాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా

వ్యతిరేక ఉద్యమాలపై కార్యకర్తలతో కలిసి ఆమె ఉద్యమాల్లో పాల్గొన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ హోదాలో భట్టి విక్రమార్క రాష్ట్రవ్యాప్తంగా పర్యటించారు. ఆ సమయంలో మధిర ఎమ్మెల్యేగా పోటీ చేసిన మల్లు భట్టి విక్రమార్క గెలుపు బాధ్యతను మల్లు నందిని సవాలుగా తీసుకొని కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. హైదరాబాదులో జరిగే రాహుల్ జోడో పాదయాత్రకు ఖమ్మం పార్లమెంట్ పరిధిలో నుండి భారీ జన సమీకరణ చేయాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచించింది. భట్టి విక్రమార్క రాహుల్ పాదయాత్రలో బిజీగా ఉన్నారు. అటువంటి పరిస్థితుల్లో మల్లు నందని జన సమీకరణ బాధ్యతలను తీసుకున్నారు. రేయంబగళ్ళు మల్లు నందిని, పువ్వాళ్ల దుర్గాప్రసాద్ జిల్లా అంతా పర్యటించి రాహుల్ జూడో పాదయాత్ర విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు నిచ్చారు.. అంతేకాకుండా పాదయాత్రకు వెళ్లే వారందరికీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి భోజన సదుపాయాలు కల్పించారు. వారి కృషితో జిల్లా నలుమూలల నుండి కాంగ్రెస్ కార్యకర్తలు హైదరాబాదు తరలి వెళ్లి రాహుల్ గాంధీ పాదయాత్రలో పాల్గొన్నారు. అంతేకాకుండా రాహుల్ గాంధీతో కలసి కొద్ది దూరం పాదయాత్ర చేసే అవకాశం వారికి లభించింది. దీంతో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో చేపట్టిన కార్యక్రమాలు, జోడో పాదయాత్ర విజయవంతం కోసం చేసిన ప్రచార కార్యక్రమాలు ఖమ్మం జిల్లాలో భట్టి విక్రమార్క ప్రజా సమస్యలపై చేపట్టిన పాదయాత్ర గురించి రాహుల్ గాంధీకి వివరించారు. మల్లు దంపతులు జూడో పాదయాత్ర విజయవంతం కోసం చేసిన కృషిని రాహుల్ గాంధీ అభినందిస్తూ కీప్ ఇటప్ అంటూ దంపతులపై ప్రశంసల జల్లు కురిపించారు.

దళిత బందు పథక లబ్ధిదారులు కోటీశ్వరులు కావాలి

- ప్రతి ఒక్కరు అభివద్ధి కావాలి : ప్రభుత్వ లక్ష్యం కూడా అదే
- చింతకాని మండలంలో పర్యటించిన కలెక్టర్ వి.పి.గౌతమ్
- పలు గ్రామాల్లో దళితబంధు గ్రౌండింగ్ ను పరిశీలించిన కలెక్టర్

(ఖమ్మం, చింతకాని-విజయంన్యూస్): దళితబంధు పథక లబ్ధిదారులు లక్షాధికారుల నుండి కోటీశ్వరులుగా కావాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ చింతకాని మండలం మత్కేపల్లి నామారం, తిరుమలపురం, తిమ్మినేనిపాలెం గ్రామాల్లో పర్యటించి, దళితబంధు పథకం క్రింద గ్రౌండింగ్ చేసిన యూనిట్లను కలెక్టర్ పరిశీలించారు. జేసిబి, డ్రోన్, డెయిరీ,గొర్రెలు,

హార్వెస్టర్, సెంట్రింగ్, వీడియోగ్రఫీ, కార్, గూడ్స్ వాహనం, ట్రాక్టర్ తదితర యూనిట్లను పరిశీలించి, లబ్దిదారులతో యూనిట్ల అభివృద్ధి, లాభాల గురించి అడిగి తెలుసుకున్నారు. యూనిట్ మంజూరుకు ముందు కుటుంబ పరిస్థితి, ఆదాయం, యూనిట్ మంజూరుతో నిర్వహణ ఆదాయం గురించి అడిగి తెలుసుకున్నారు. యూనిట్లు పనిలేకుండా ఖాళీగా ఉంచకూడదని, ఎక్కడ పని దొరికితే అక్కడకు వెళ్లాలని లబ్దిదారులతో అన్నారు. యూనిట్లపై అవగాహన, నిర్వహణపై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చింతకాని మండలాన్ని దళితబంధు పథక అమలులో పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, మండలంలోని అన్ని దళిత కుటుంబాలకు పథకాన్ని మంజూరు చేసిందన్నారు. ప్రభుత్వం ఇదివరకే రూ. 100 కోట్లు విడుదల చేయగా, రూ. 250 కోట్లు ఒకేసారి విడుదల చేసి మండలంలోని దళిత కుటుంబాలన్నింటికి

దళితబంధు పథకం మంజూరు చేసిన్నట్లు ఆయన తెలిపారు. మండలంలో 3462 దళిత కుటుంబాలను గుర్తించి, వంద శాతం అందరి ఖాతాల్లో డబ్బులు జమ చేశామన్నారు. అందరి చేతిలో యూనిట్లు ఉన్నట్లు, వచ్చిన యూనిట్లను అభివృద్ధి పర్చుకోవా లన్నారు. ప్రభుత్వం కుటుంబానికి రూ.10 లక్షలు అందించిందని, ఇక లబ్ధిదారులు కష్టపడి, వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఆయన అన్నారు. రవాణా యూనిట్ల వారు డ్రైవర్ కమ్ ఓనర్లుగా కష్ట పడాలని, లబ్దిదారులందరు తమకు మంజూరయిన యూనిట్లను వారే స్వంతంగా నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు. యూనిట్ల మంజూరుకు ముందు సంపాదించే దానికున్న రెట్టింపు సంపా దించినప్పుడే ఫలితం ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి మాట్లాడుతూ, ఇంత పెద్ద స్కీం పూర్తి సబ్సిడితో దేశంలో ఇప్పటి వరకు లేదన్నారు. ఏ వృత్తిలో నైపుణ్యం ఉన్నవారు ఆయా వృత్తులకు సంబంధించిన యూనిట్లను కంటిన్యూ చేయాలన్నారు. అన్ని రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. మీ భవిష్యత్తుకు ఇది పెట్టుబడి అని, ఇది మొదటి మెట్టుగా భావించి తరతరాలు అభివృద్ధి చెందాలని అదనపు కలెక్టర్ అన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా పశుసంవర్ధక అధికారి డా. వేణు మనోహర్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, ఇడి ఎస్సి కార్పొరేషన్ శ్రీనివాసరావు, జిల్లా రవాణాధికారి కిషన్ రావు, జిల్లా సంక్షేమ అధికారిణి సంధ్యారాణి, ఇఇ పీఆర్ శ్రీనివాస్, డిఆర్డీవో విద్యాచందన, చింతకాని ఎంపిపి పూర్ణయ్య, ఎంపిడివో శ్రీనివాస్, తహసీల్దార్ మంగీలాల్, గ్రామ సర్పంచ్ లు, అధికారులు తదితరులు ఉన్నారు.

రాహుల్ గాంధీతో కలిసి నడిచిన అంజని

(నేలకొండపల్లి-విజయంన్యూస్): ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర లో తెలంగాణ రాష్ట్ర CLP లీడర్ మల్లు భట్టీ విక్రమార్క సారధ్యంలో రాహుల్ గాంధీతో నేలకొండపల్లి వాసి, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని కలిసి నడిచారు. గత 10 రోజులుగా రాహుల్ గాంధీ పాదయాత్రలో కలిసి పాదయాత్రలో పాల్గొంటున్న అంజని రాహుల్ గాంధీతో కలిసి పాదయాత్ర చేస్తుండటం సంతోషంగా ఉందన్నరు. గత ఏడు రోజులు తెలంగాణ పాదయాత్రలో పాల్గొని సుమారు 150 కిలోమీటర్లు రాహుల్ గాంధీతో నడిచినట్లు జెర్రిపోతుల అంజని తెలిపాడు. భారత్ జూడో యాత్ర వల్ల మళ్ళీ కాంగ్రెస్ రాష్ట్రంలో కేంద్రంలో అధికారంలో వచ్చిందని ధీమా వ్యక్తం చేస్తున్నానని అన్నారు. భారత్ జూడో యాత్రకు అన్ని వర్గాల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు.

భారత్ జూడో యాత్రను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు

- విలేకర్ల సమావేశంలో టిపిసిసి సభ్యులు జేబీ శౌరి.

(భద్రాద్రికొత్తగూడెం-విజయంన్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిపిసిసి సభ్యులు జేబీ శౌరీ మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు చేస్తున్న భారత్ జొడో పాదయాత్ర తెలంగాణలో జరుగుతున్న క్రమంలో వారి అడుగులో అడుగు వేయడానికి పిలుపునిచ్చినటు వంటి తెలంగాణ శాసనసభ ప్రతిపక్ష నేత, మధిర నియోజకవర్గ శాసనసభ్యులు భట్టి విక్రమార్క పిలుపుమేరకు భద్రాచలం శాసనసభ్యులు భద్రాది కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షుడు పొద్దెం వీరయ్య ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్సీ, కొత్తగూడెం నియోజకవర్గం టిపిసిసి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు ఆధ్వ ర్యంలో కొత్తగూడెం ఇంచార్జ్గా వచ్చిన పెంద్ర అంజయ్యతో కలిసి సోమవారం కొత్తగూడెం నియోజకవర్గం నుండి 20

బస్సులలో పది కార్లలో సుమారు 1000 పైచిలుకు కార్యకర్తలు తరలివెళ్లడం జరిగిందన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలోని ప్రతి మండలం నుండి స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. అంతేకాకుండా రాహుల్ గాంధీ చేపట్టినటువంటి జోడయాత్రలో వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ పాల్పంచుకుంటున్నారని ఈ యొక్క కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల ప్రకాష్ రావు,అల్లాడి నరసింహారావు,మహమ్మద్ గౌస్,స్టీఫెన్ లాజరస్ మరియు గుంటి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.33లక్షల విలువైన గంజాయి పట్టివేత-ముగ్గురు అరెస్ట్

- పట్టుకున్న పాల్వంచ పోలీసులు

(భద్రాద్రికొత్తగూడెం-విజయంన్యూస్): మరోసారి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గంజాయి కలకలం రేపింది.. ప్రభుత్వం నిషేదించి, అడుగడుగున తనిఖీలు జరగుతూ, నిత్యం అక్రమ రవాణాపై దాడులు చేస్తున్నప్పటికి గంజాయి అక్రమ రవాణాకు బ్రేకులు పడటం లేదు.. ముఖ్యంగా భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో గంజాయి కేసులు ఎక్కువగా అవుతున్నప్పటికి, ఆ అక్రమ రవాణాపై పోలీసులు నిఘా పెట్టినప్పటికి ఆ విషయం తెలిసి కూడా అక్రమవ్యాపారం చేసే వారు తమ వ్యాపారానికి బ్రేకులు వేయడం లేదు. ఖమ్మం జిల్లాకు చెందిన కొందరు వ్యాపారులు రూ.33 లక్షల విలువ చేసే గంజాయిని తరలిస్తుండగా పాల్వంచ పోలీసులు పట్టుకుని సీజ్ చేసిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. సీఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం పాల్వంచ మండలం సోములగూడెం క్రాస్ రోడ్డు వద్ద వాహనం లో అక్రమంగా తరలిస్తున్న 168కేజీల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఐదుగురు కలిసి కారులో రూ.33 లక్షల విలువ చేసే 168 కేజీల గంజాయిని తప్పించేందుకు ప్రయత్నం చేసినప్పటికి పోలీసులు వద్ద వారి పప్పులు ఉడకలేదు. వాహనాల తనిఖీల్లో భాగంగా పాల్వంచ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో గంజాయి

ప్యాకెట్లను పట్టుకున్నారు. అక్రమంగా రవాణఆ చేస్తున్న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేయగా మరో ఇద్దరు ఫరార్ అయ్యారని సి.ఐ నాగరాజు తెలిపారు. మోతుగూడెం లో గంజాయి కొనుగోలు చేసి వైరా తరలిస్తున్నట్లు సీఐ తెలిపారు. నిందితులు ఖమ్మం కు చెందిన తెల్లబోయిన ఉమేష్,రెబ్బవరం కు చెందిన షేక్ అస్లాం, మరోక మైనర్ ను పోలీసులు పట్టుకుని రిమాండ్ కు తరలించారు. మరో ఇద్దరు నిందితులు హరి,సందీప్‌లు పరారైయ్యారు. వారిని పోలీ సులు గాలిస్తున్నట్లు సీఐ నాగరాజు తెలిపారు. ఇద్దరి నిందితులను కోర్టులో హాజరు పరిచి,మరో నిందితుడు మైనర్‌ను ఖమ్మం జువైవల్ హోమ్ తరలించామని సి.ఐ నాగరాజు తెలిపారు.

మత్స్యకారులకు ప్రభుత్వం అందిస్తున్న
రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్.పి.పి.జె.శ్రీరామమూర్తి.

అశ్వారావుపేట నవంబర్ 1(విజయం న్యూస్): మత్స్యకారుల అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో నూటికి నూరు శాతం రాయితో ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు అశ్వారావుపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు జల్లిపల్లి. శ్రీరామమూర్తి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో మొత్తం 8 చెరువులలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు సబ్సిడీలలో భాగంగా ప్రభుత్వం అందించే మొత్తం 10,58,820 ఉచిత చేప పిల్లలను చెరువులలో మంగళవారం నాడు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి వదిలారు.ఈ సందర్భంగా అయన మాట్లాడారు. 100%రాయితితో చేపపిల్లలని అందించటమే కాకుండా, వాటికి కావాల్సిన ఆహారం,మరియు వాటిని పట్టడానికి చెప వలలు,విక్రయించడానికి మత్స్యకారులకు బండ్లు,ఆటోలు,కాటలు అవీ నిల్వ ఉండడానికి కూలింగ్ దర్మకొల్ బాక్స్ లు ఇలా వారికీ కావలసిన ఆన్ని రకాల సదుపాయాలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని వివరించారు.ఈ రోజు విడుదల చేసిన చేప పిల్లలలో బొచ్చు- 4,23,528,రోహు- 5,29,410, మ్రిగాల- 1,05,882 రకాల ఉన్నట్లు తెలి పారు. అంకమ్మ చెరువులొ 1,45,500, అనంతరం ఊర చెరువులొ,30,000 అసుపాక కోతుల వాగు ప్రాజెక్టొ ,24,000, లోతువాగు చెరువులొ, 21,000, పెద్దవాగు ప్రాజెక్టు, లొ6,65,820, గాండ్లగుడెం రాల్లవాగు ప్రాజెక్ట్, లొ40,500, తిరుమల కుంట బోగండానిగండి చేర్వులొ,90,000,వినాయక పురం దబ్బతోగు ప్రాజెక్ట్ లొ 42,000 చేప పిల్లలను వదలడం జరిగిందని అయన తెలిపారు. మత్స్యకారులు ఈ అవకాశాన్ని వినియోగించు కొని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆయనతో పాటు జెడ్పీటీసీ చిన్నంశెట్టి వరలక్ష్మి, సర్పంచ్లు సాధు జ్యోత్స్న భాయిఎమ్.పి.వొ. సీత రామరాజు,ఫిష్ కార్పొరేషన్ డిఎఫ్.ఒ వీరన్న,ఫీల్డ్ ఆఫీసర్ కోటేశ్వర రావు, మత్స్యకార సొసైటీ సిబ్బంది మంగారాజు,భార్గవ్, అనిల్,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన కూసుమంచి ఏవో

- రైతులకు సూచనలు, సలహాలను అందించిన ఏవో

(కూసుమంచి-విజయంన్యూస్): కూసుమంచి మండలంలోని కూసుమంచి, పోచారం గ్రామాలలో వరి, మిరపపైర్లను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మిరపలో ఎండు తెగులు ఎక్కువగా ఆశిస్తుందని గమనించడం జరిగిందనీ, ఎండు తెగులు నివారణకు తెగులు సోకిన మొక్క నుండి ఆరోగ్యంగా ఉన్న మొక్కలకు నీరు పారకుండా అడ్డుకట్టలు వేసుకోవాలని, తెగులు సోకిన మొక్కలు వేర్లు తడిచేల లీటర్ నీటికి మూడు గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా ఒక గ్రాము కార్బెండజం కు ఒక గ్రాము ప్లాంటమైసిన్ లేదా స్ట్రప్టో మైసిన్ కలిపి పిచికారి చేయడం వల్ల ఈ తెగులును నివారిం

చడంతోపాటు ఇతర మొక్కలకు సోకకుండా కాపాడవచ్చు అని సూచించారు. అదేవిధంగా వరిలో బ్యాక్టీరియా ఎండాకు తెగులును గమనించడం జరిగింది. ఈ తెగులు సోకిన వరి పైరులో ప్లాంటోమైసిన్ మందును లీటర్ నీటికి 0.2 గ్రాములు లేదా అగ్రిమయిసన్ 0.4 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయడం వల్ల నివారించవచ్చని సూచించారు. ఈ కార్య క్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సాయిరాం, రైతుబంధు సమితి సభ్యులు అజీజ్ ఇతర రైతులు పాల్గొన్నారు

పి వై ఎల్ సంఘం ఆధ్వర్యంలో
ప్లే కార్డులతో ప్రదర్శన

తిరుమలాయపాలెం, నవంబర్ 1 (విజయం న్యూస్): తిరుమలాయ పాలెం మండల పరిధిలో గల పిండిప్రోలు గ్రామ ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డ్, ఆసరా పింఛన్లు, సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీ,ఇంటింటికి మిషిని భగీరథ వాటర్, సొంత జాగా ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు, తక్షణమే మంజూరు చేయాలి పి వై ఎల్ జిల్లా కార్యదర్శి ఎన్.వి.రాకేష్ డిమాండ్ చేశారు ఎన్నికల ప్రచారం సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని పి వై ఎల్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి విమర్శించారు ప్రగతిశీల యువజన సంఘం పిండిప్రోలు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామం నుంచి బైక్ ర్యాలీ తో ప్రదర్శనగా, తిరుమలాయపాలెం ప్రధాన రహదారి సెంటర్ నుండి మండల పరిషత్ కార్యాలయం నకు చేరుకొని ధర్నా నిర్వహించి, అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో జయరాం నాయక్, అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎన్ వీ రాకేష్ మాట్లాడుతూ, పిండిప్రోలు గ్రామంలో సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీ లేకపోవడం నిత్యం బురదలో రాకపోకలు కొనసాగించాల్సి వస్తుందని అన్నారు ఎన్నికలు వచ్చినప్పుడు కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టి,ఎన్నికలు అయిపోయాక పథకాలను అటకెక్కిస్తునారని ఆవేదన వ్యక్తం చేశారు ఇంటి స్థలం ఉన్న వారికి,ఇంటి నిర్మాణానికి రూ 5లక్షల ఆర్థిక సహా యం, కొత్త రేషన్ కార్డ్స్, ఆసరా పింఛన్లు, దళిత బందు, ఇంటింటికి మిషన్ భగీరథ నళ్ళ, వైద్య శిబిరాలు లేకపోవడం వల్ల సమస్యల తో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.

ప్రధానంగా గ్రామాలలో సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజ్, మంచినీటి సరఫరా సరిగ్గా లేదని, రాష్ట్ర ప్రభుత్వం దీనికి బాధ్యత వహించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కార్యదర్శి కమ్మకోటి నాగేశ్వరరావు విమర్శించారు శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ కళాశాల, పాఠశాలలకు నూతన భవనాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు వెంటనే ఉన్నత అధికారులు చొరవ తీసుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పి వై ఎల్ పిండిప్రోలు గ్రామ అధ్యక్ష కార్యదర్శులు రాయిండ్ల వినోద్, పరికిపల్లి మధు, కాంపాటి రామారావు,నరేష్, గోకినేపల్లి బోస్,రవి నరేందర్, సురేష్,శ్రీకాంత్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ డ్రైవర్లకి
లైసెన్స్ తప్పనిసరి

- వినాయకపురం ట్రాక్టర్ యూనియన్ ఓనర్స్ అధ్యక్షులు ఉప్పల సతీష్

అశ్వరావుపేట నవంబర్ 1(విజయం న్యూస్): ప్రతి ట్రాక్టర్ డ్రైవర్ కి లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని కొత్తగా ఎన్నికైన ట్రాక్టర్ ఓనర్స్ యూనియన్ అధ్యక్షుడు ఉప్పల సతీష్ డ్రైవర్లకు సూచించారు. మంగళవారం వినాయక పురంలో ట్రాక్టర్ ఓనర్స్ యూనియన్ సంఘం ఏర్పాటు చేసుకున్నారు. ఏకగ్రీవంగా ఉప్పల సతీష్ ని,అధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా తమ్మిశెట్టి శ్రీనులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు, ఉప్పల సతీష్, ఉపాధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీను మాట్లాడారు.

నూతన కార్యవర్గంలోని 36 మంది సభ్యులు ఉన్నామని అన్నారు.కార్యవర్గ సభ్యులందరూ కలిసి ప్రతి నెల పొదుపు నిమిత్తము యూనియన్ తరపున జాయింట్ బ్యాంకు ఖాతా ఓపెన్ చేసి,వచ్చిన నగదును ఖాతాలో ఉండేలాగా చూస్తామని. ఈ నగదును యూనియన్ లోని కార్యవర్గ సభ్యులకు ఏదైనా ప్రమాదం జరిగినచో వారికి సహాయం చేయదల్చామని, తెలిపినారు. అలాగనే ప్రభుత్వం నుండి వచ్చే ఉపయోగకరమైన పథకాలను, ఇన్సూరెన్స్,, సకాలంలో యూనియన్ సభ్యులకు వర్తించేలా కృషి చేస్తామని హామినిచ్చారు..

ఈ కార్యక్రమంలో ట్రాక్టర్స్ యూనియన్ అధ్యక్షులు ఉప్పల సతీష్, ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి శ్రీను, ఉప్పల ప్రసాద్ ,రామినేని సురేష్, ఉప్పల ఉదయ్, వల్లెపు వెంకట పుల్లారావు,జీవన్ రావు, ఉప్పల మురళి, శివరాత్రి శ్రీరామ్ మూర్తి, తమ్మిశెట్టి ప్రభుదాస్, తమ్మిశెట్టి శివాజీ, చల్లా రవితేజ, వల్లెపు రమేష్ సాయిబాబు, బ్రిక్స్ వెంకన్న, గండికోట కొండ, వల్లెపు సుధీర్, గుంజే శేఖర్, బండారు మారేస్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

అను నిత్యం ప్రజల కోసం

- బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత

బూర్గంపహాడ్, నవంబర్ 01(విజయం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లో 7వ రోజు అనునిత్యం ప్రజలకు కొరకు కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని ఒడియా క్యాంప్, సాయిబాబా గుడి, ఏరియాలలో బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత ,విస్తృతంగా పర్యటించారు ఉదయం 6 గంటల నుంచి కాలనీలలో పర్యటించి సమస్యలను ప్రజల ద్వారా గుర్తించారు త్రాగునీరు డ్రైనేజీ రహదారులు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

ప్రజలు జెడ్పిటిసి దృష్టికి తీసుకువెళ్లారు సమస్యల పరిష్కారం దిశగా సంబంధిత అధికారులతో జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడారు సమస్యలను త్వరగారితిన పూర్తి చేయాలని ఆమె కోరారు. పినపాక నియోజకవర్గలోని అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు, నియోజవర్గంలో మిగిలిపోయినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను కాంతారావు కృషితో , కోట్లాది రూపాయల నిధులు మంజూరు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నారన్నారు, వారి సహకారంతో అనేక గ్రామాలకు సిసి రోడ్లు బీటి రోడ్ల నిర్మాణం, కల్వర్టులు బ్రిడ్జిలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, ప్రజల దగ్గరికి వెళ్లి వారితో కాసేపు ముచ్చటించారు నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మగా అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు, గ్రామాలలో ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సహకారంతో పరిష్కరిస్తామని అన్నారు, ప్రజా సమస్యలు పరిష్కారం లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్ని మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించి భవిష్యత్తు కాలంలో ఎలాంటి సమస్యలు లేకుండా సత్వర చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు, ప్రజల అభివృద్ధి కోసమే నిరంతరం పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని అన్నారు, గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని మిషన్ భగీరథ ద్వారా తాగునీరు ప్రభుత్వం అందిస్తుంది అన్నారు రైతుబంధు రైతు బీమా లాంటి పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు, భారతదేశంలో మరే రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలి శ్రీహరి, ప్రధాన కార్యదర్శి తిరుపతి ఏసోబు, బిఆర్ స్ పార్టీ సినియర్ నాయకులు బెల్లంకొండ రామరావు, ప్రధాన కార్యదర్శి భూక్య చిరంజీవి, సట్టు అంజనేయులు బిఆర్స్ పార్టీ నాయకులు బెజ్జంకి కనక చారి , మాజీ ఎంపీటీసీ బిక్షపతి మండల మహిళా అధ్యక్షురాలు లలిత, మాజీ ఎంపిటిసి దాసరి వెంకటరమణ నక్క రమాదేవి, చుక్కపల్లి బాలాజీ, బెబ్బులి చిరంజీవి,కాకాని రాంబాబు,నాగ, అరుణ్ ప్రసాద్,పంగి సురేష్, నాగ్ రవి నాగ్ సురేష్, అశోక్, ధారా నరసింహారావు, రెడ్డి పోగు రవి, రమేష్, నాయకులు భూక్య కృష్ణ, ముడ్.మని, ములకలపల్లి ప్రసాద్, రాయల నరేంద్ర,, గొడ్ల రాజు, నాగ్.రవి, ఫోటోగ్రాఫర్ సురేష్, సోను, చెలికాని శివరామకృష్ణ, చింతా పృద్వి,ప్రేమ్, రాజేష్,నాగ్. సందీప్, వెంకటేశ్వర్లు, వరప్రసాద్, రంజిత్ ,ఏసు చింటూ, డానియల్, మహేష్, నారాయణ, అజయ్,వేణు, రాజేష్, జానీ, మహేష్, బలరాం, ఆకాష్, మహేష్, రమేష్, సందీప్పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలో సినీ హీరో అల్లు శిరీష్ సందడి

- స్వాగతం పలికిన బొమ్మకళాశాల యజమాన్యం
- కేరింతలతో గోలగోల చేసిన విద్యార్థులు, అభిమానులు

ఖమ్మం,నవంబర్1 (విజయంన్యూస్): అల్లు అర్జున్ సోదరుడు సినిహీరో అల్లు శిరీష్ ఖమ్మంలో సందడి చేశారు. తను హీరోగా నటిస్తున్న నూతన సినిమా ప్రమోషన్ కోసం ఖమ్మం వచ్చిన ఆయన నగరంలోని బొమ్మ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం సందడి చేశారు. ఈ నెల 4వ తేదిన విడుదల కాబోతున్న'ఊర్వశివో రాక్షసివో" సినిమా సందర్భంగా



ప్రమోషన్లో భాగంగా చిత్ర హీరో కళాశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించి, సినిమా విశేషాలను వివరించారు. సినిమాలోని పాటలకు హీరో నృత్యాలు చేసి అలరించారు. డైలాగ్లు చెప్పి విద్యార్థులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా హీరో అల్లు శిరీష్ మాట్లాడుతూ...కామెడీతో పాటు మంచి కథతో కూడుకున్న సినిమా అని, అందరిని అలరిస్తుందన్న నమ్మకముందన్నారు. ఆడియో రిలీజ్ కార్యక్రమంలో హీరో నందమూరి బాలకృష్ణ హాజరుకావడం ఆనందంగా ఉందని, సినిమా రిలీజ్ అనంతరం సక్సెస్ మీటన్ను మళ్ళీ ఖమ్మంలో నిర్వహిస్తామన్నారు. మంచిమంచి సినిమాలతో భవిష్యత్ లో మీముందుంటానని, ప్రస్తుతం అతి కొద్ది రోజుల్లోనే విడుదల కాబోతున్న ఊర్వశివో రాక్షసివో సినిమా సూపర్ సక్సెస్ చేసి నన్ను ఆశీర్వదించాలని కోరారు. సినిమా చాలా బాగుంటుందని, ప్రజలందరు చూడాల్సిన సినిమా అని అన్నారు. కుటుంబ కథా, లవ్, హాస్యంతో కూడిన కమర్షయల్ సినిమా అని అన్నారు.

ఈ సినిమాలో మంచి హిట్ సాంగ్స్ ఉన్నాయని తెలిపారు. నాకు ఈ సినిమాలో అవకాశం కల్పించిన దర్శకుడు, నిర్మాతకు, నాతో పాటు పనిచేసిన హీరోయిన్, టెక్నిషయన్, నటినటులందరికి ధన్యవాదాలు తెలిపారు. అన్నయ్య మంచి సినిమాలతో బిజీగా ఉన్నారని అన్నారు. నా వెంటే ఉంటూ నన్ను ప్రోత్సహిస్తారని తెలిపారు.మామయ్యలు మెగస్టార్ చిరంజీవి, పవన్ కల్యాణ్, తాతయ్య అల్లు అరవింద్, సినిప్రముఖుల ఆశీస్సులు ఎప్పుడు ఉంటాయని, వారందరికి రుణపడి ఉంటానని అన్నారు. నా సినిమా అడియో పంక్షన్ కు హీరో నందమూరి బాలకృష్ణ హజరుకావడం చాలా సంతోషంగా ఉందని, ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మ విద్యాసంస్థల చైర్మన్ బొమ్మ రాజేశ్వరరావు, వైస్ చైర్మన్ బొమ్మ సత్యప్రసాద్, లక్ష్మీరాజ్యం, అనూష, ప్రిన్సిపాల్స్ అధ్యాపకులు పాల్గొన్నారు.



కేటీఆర్ రోడ్డు షోలో జనమే జనం..

- మంత్రి పువ్వాడ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్స్ తో రోడ్ షో.
- భారీగా తరలిన శ్రేణులు..

ఖమ్మంప్రతినిధి, నవంబర్ 1(విజయంన్యూస్): మునుగోడు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం చివరి రోజు టీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, మంత్రి కే.టీ.రామారావు నిర్వహించిన

రోడ్డు షోకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మండల కేంద్రంలోని చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఈ రోడ్డు షోకు ముందు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నేతృత్వంలో చేపట్టిన మోటార్ సైకిల్ లో ఖమ్మం నగరం నుండి తరలిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. రోడ్డు షోలో అన్ని కూడళ్లలో గులాబీ శ్రేణులు, యువత బాణాసంచా పేల్చుతూ, పూలు చల్లుతూ కేటీఆర్ కి దారి పొడవునా అపూర్వ స్వాగతం పలికారు. ఆయా చౌరస్తాలో ప్రజలను ఉద్దేశించి కేటీఆర్ ప్రసంగిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని తూర్పారబట్టారు. ఫ్లోరోసిస్ రక్కసిని పాతరబెట్టి పరిశుద్ధమైన తాగునీళ్లను అందిస్తున్న, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృతనిశ్చయంతో ముందుకు సాగుతున్న

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసేందుకు గాను టీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డిని ఓటేసి గెలిపించాల్సిందిగా కోరారు. కేటీఆర్ ప్రసంగానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది."జై తెలంగాణ జై జై తెలంగాణ", "జై కేసీఆర్ జై జై కేసీఆర్", "జిందాబాద్ జిందాబాద్ టీఆర్ఎస్ జిందాబాద్","కారు గుర్తుకే మన ఓటు"అనే నినాదాలతో వీధులన్నీ హోరెత్తాయి.

15 రోజులుగా మునుగోడులోనే మంత్రి మకాం

మునుగోడులో ప్రచారం పర్వం ముగిసింది.. దీంతో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం జిల్లా నుంచి ప్రచారం కోసం వెళ్లిన ప్రజాప్రతినిధులు అందరు తెరాస పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహించారు. సుమారు 15 రోజుల పాటు మునుగోడులోనే మకాం వేసి, అక్కడ ఓటర్లను కలిసి ప్రచారం చేశారు. ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్, బీజేపీ ప్రజలను ఏ విధంగా మోసం చేస్తాయో, ప్రభుత్వం ఎలా ప్రజలకు అండగా ఉంటుందో వివరించారు. ఉదయం 6గంటలకే గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. మంత్రులు అందరు మునుగోడు వచ్చినప్పటికి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాత్రం అందుకు స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచారు. ఉదయం 6గంటల నుంచి రాత్రి 9గంటల వరకు విరామం లేకుండా ప్రచారం నిర్వహించి, ఓటర్లతో మాట్లాడి, గ్రామాల్లో నాయకులను సమన్వయం చేస్తూ పనిచేశారు. తన చాణక్యం, వ్యూహం, రాజకీయ చతురతను ప్రదర్శించిన పువ్వాడ అజయ్, ముఖ్యమంత్రి కేసీఆర్ నమ్మకాన్ని నిలబెట్టే వ్యక్తిగా నిలిచారు. భారీ మెజార్టీ సాధించి సీఎంకు కానుకగా అందిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్న మంత్రి అజయ్, ప్రతిరోజూ ప్రజలతో మమేకమైయ్యారు. అహర్నిశలు పార్టీ విజయానికి క్షేత్ర స్థాయిలో కృషి చేసిన మంత్రి, ప్రతిఎన్నికలో తెరాస విజయదుందుభి మోగించే విధంగా పనిచేశారు. మంత్రికి తోడుగా శ్రమించిన ఖమ్మం నియోజకవర్గ గులాబీ దళం, గ్రామాల్లో విస్తృత ప్రచారం చేసి ఓట్లు అభ్యర్థించారు. మొత్తానికి మంగళవారం ప్రచారం ముగించడంతో అందరు మునుగోడును వీడారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హైదరాబాద్ కు వెళ్లగా, నాయకులు ఖమ్మం జిల్లాకు తిరిగి వచ్చారు.

నేటి చిత్రం

బస్సుకోసమేనా..నర్సన్న

(ఖమ్మం-విజయంన్యూస్): ఎమ్మెల్యే అంటే పక్కన గన్ మ్యాన్, ముందు, వెనక కాన్వాయ్.. అబ్బో.. ఓరి నీ వేశాలో.. అన్నట్లుగా ఉంటుంది.. ఇది మనందరికి తెలిసిందే..మరీ ఐదు సార్లు గెలిచిఉంటే ఆ నాయకుడు ఎలా తిరుగుతడో మనమంతా ఊహిస్తేనే అర్థమవుతుంది.. కానీ అన్నింటికి రివర్స్ గా ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, రెండు సార్లు సర్పంచ్ పనిచేసి 40ఏళ్ల కమ్యూనిస్టు పార్టీలో కీలక నేత పోటో ఒక్కసారి చూడండి.. ఆయన్ను విజయం పత్రిక విలేకరి కలిసి మాట్లాడితే ఎంత సింపుల్ గా సమాధానిమిచ్చారంటే మైండ్ బ్లాక్ అయ్యింది.. మంగళవారం ఓ బస్టాండ్ లో కనిపించారు. ఆర్టీసీ బస్సు కోసం వేచి చూస్తున్నాడు. అందరిలో కలిసిపోయాడు. ఆయన్ను ఎవరు పట్టించుకోవడం లేదు.. ఆయన అతనిలో ఫీలింగ్ లేదు.. అతి సాధాహరణంగా ఉన్నాడు. ఎక్కడికి పోతున్నవు అన్నా అంటే మీటింగ్ కు పోయిస్తున్న సోదర అని అన్నడు.. కారులేదా అంటే.. మనకేందుకు సోదర.. గవర్నమెంట్ ఇచ్చిన బస్సు ఉన్నదని చెప్పిండు.. గదేందన్న.. ఐదుసార్లు ఎమ్మెల్యేగా చేసినవ్.. కార్లపోవోచ్చు కదనే అంటే ఎందుకు మిత్రమా.. పాణానికి ఆర్టీసీ బస్సు రవాణామంచిదన్నడు.. ఆర్టీసీ బస్సు రాగానే ఎక్కిపోయిండు.. ఇలాంటి నాయకుడు మనకేంత ఖర్చు చేస్తే దొరకాలే.. నాయకులు ఎలాగో మారరు.. ప్రజల్లారా..మీరైనా మారండి..ఇలాంటి నాయకుడ్ని గెలిపించండి

పినపాక నియోజకవర్గ అభివృద్ధి
రేగాకాంతరావుతోనే సాధ్యం

- మండల యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని
- మండల అభివృద్ధిలో యువత ముఖ్యభూమిక పోషించాలి.
- బూర్గంపాడు మండలం యూత్ ఇంచార్జ్ హర్ష నాయుడు,ఎడమ కంటి సుధాకర్ రెడ్డి

బూర్గంపహాడ్,నవంబర్ 01(విజయం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రము లోని మార్కెట్ యార్డ్ లో జరిగిన సమావేశం లలో ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువకుల కీలకపాత్ర

పోషించాలని,నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే రేగా కాంతారావు తోనే సాధ్యమని యువత మొత్తం రేగా కాంతారావు అడుగులు అడుగు వేసి ముందుకు సాగాలని యువతకు మండల ఇంచార్జ్ హర్ష నాయుడు సూచించారు.టీఆర్ఎస్ పార్టీ బూర్గంపహాడ్ మండల యువజన అధ్యక్షుడు గోనెల నాని అధ్యక్షతన లో జరిగిన మండల యూత్ కమిటీ సమావేశంలో పినపాక నియోజక యూత్ సభ్యులూ మండల యూత్ అబ్జర్వర్ ఇంచార్జ్ హర్ష నాయుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భవిష్యత్ రోజుల్లో రాజకీయాల్లో యువకులు అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రచారం చేయాలన్నారు.రేగా కాంతారావు పినపాక నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని అందరికి తెలిసేలా గ్రామాల్లో యువత భాధ్యత తీసుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలనన్నారు. ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులను కలుపుకొని రాజకీయాలు చేయాలన్నారు. టీఆర్ఎస్ పార్టీలో కష్టపడి పనిచేస్తే పదవులు వస్తాయన్నారు.టీఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు.పినపాక నియోజకవర్గం అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే రేగా కాంతారావు తోనే సాధ్యమన్నారు.అనంతరం నాని మాట్లాడుతూ నియోజకవర్గంలోనే మన మండలంలో పినపాక నియోజక వర్గంలోనే యూత్ రోల్ మోడల్గా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గ్రామ యూత్ అధ్యక్షుడిగా కన్నెపిల్ల సతీష్, ప్రధాన కార్యదర్శిగా శ్యామకురి సతీష్,ఉపాధ్యక్షులుగా బర్లకామేశ్వరరావు, కేసుపాక రామకృష్ణ లను గ్రామ యువత ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సమావేశంలో బూర్గంపహాడ్ యూత్ మండల అధ్యక్షులు గోనెల నాని,ప్రధాన కార్యదర్శి యడమ కంటి సుధాకరరెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ భగవాన్ రెడ్డి,నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల కోటి పూర్ణ చంద్ర,విద్యార్థి విభాగ నాయకులు వంశీ, మాజీ ఎంపీటీసీ జక్కం సర్వేశ్వరరావు,సారపాక టౌన్ ఉపాధ్యక్షులు చిరంజీవి మండల యూత్ నాయకులు తోకాల సతీష్,కోట రమేష్ ,కేసుపాక మాహేష్, మందా ప్రసాద్,కుమ్మరి పల్లి నాగరాజు,గుండె సతీష్,తోకల శివ,తోకలా నాగరాజు, తోకల పండు, వంశీ ,విజయ్, డెగల నవీన్, సాయి రామ్,యువత తదితరులు పాల్గొన్నారు.

చేప పిల్లల పంపిణీ

ఏన్కూరు, నవంబర్ 1(విజయం న్యూస్): వైరా మత్స్య శాఖ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఏన్కూరులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం జరిగింది. మండలంలోని పది చెరువులకు గాను 2.74 లక్షల చేప పిల్లలను ఎంపీపీ ఆరెం వరలక్ష్మి, జడ్పిటిసి బాధవత్ బుజ్జి సర్పంచులకు అందజేశారు. మత్స్య సంపదను

అభివృద్ధి చేసే లక్ష్యంతో గత ఐదేళ్ల నుంచి ప్రభుత్వం చేప పిల్లలను పంపిణీ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్, ఎఫ్డీఓ బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.